# మర్మం

-ఎం.నాగలక్ష్మి

"ఏమండీ వాసుకి చాలా కష్టాల్లో ఉంది... ఓ పదివేలు ఇస్తే దానికి ఎంతో సహాయం చేసినట్టవుతుంది.

ఎక్కడికో వెళ్లి బట్టలు కుడుతోంది...నాలుగు కుట్టుమిషన్లు కొని ఇంకో నలుగురిని చేర్చుకుని రెడీమేడ్ బట్టలు కుట్టాలనుకుంటోంది. మనం డబ్బు పంపిద్దాం..." శివానీ భర్త అనంతవర్మ వైపు ఆశగా చూస్తూ అంది.

"శివానీ.. మీ పిన్ని కూతురు కష్టాల్లో ఉందని నెలరోజులు ఉంచుకున్నావు... బావుంది కానీ మాటిమాటికీ వాళ్లకి ఏదో చేయాలనుకుంటే కుదరదు.. పదివేలా ఎంత ఈజీగా అంటున్నావు. వేలు ఇక్కడ చెట్లకి కాస్తున్నట్టు మాట్లాడుతున్నావేంటి? మీ నాన్న ఇచ్చిన జాగీర్దాలు ఇక్కడేం లేవు" అనంత్ మొహం చిట్లిస్తూ అన్నాడు.

శివాని మొహం చిన్నబోయింది. అనంత్ గురించి తెలిసీ అడగడమే తన తప్పు. వాసుకి శివాని బాబాయి కూతురు.

ఇది వరకట్లో ఉమ్మడి కుటుంబాల వల్ల ఇద్దరూ కలిసి ఆడుతూ, పాడుతూ పెరిగారేమో... శివానికి వాసు సొంత చెల్లెలుగానే అనిపిస్తుంది. వాసు భర్త సురేంద్ర తాగుబోతు, తిరుగుబోతు అత్తింట్లో ఆరళ్ళ ఆపైన సురేంద్ర వేధింపులు భరించలేక అతని దగ్గర ఉంటే పిల్లల్ని కూడా పాడుచెయ్యాలని చూస్తున్నాడని వాసు తెగించి అతనితో తెగతెంపులు చేసుకుని అన్నగారింటికి చేరింది. సురేంద్ర తిరుగుళ్లు, అతని వ్యసనాలు తెలిసిన వాసు అన్నయ్య ఆమె నిర్ణయాన్ని వ్యతిరేకించలేక పోయాడు.

విడాకులు వచ్చే లోపల ఎలాగైనా వాసుని బతిమాలి, వెనక్కి రప్పించాలని సురేంద్ర శతవిధా ప్రయత్నించాడు.

రోజూ వచ్చి వీధివాడలో అందర్నీ పోగుచేసి అన్ని వ్యసనాలు వదిలేస్తానని వాసుని వెనక్కి పంపమని పేచీ పెట్టేవాడు.

కొంతమంది ముసలివాళ్లు వాసుకి హితవు చెప్పేవాళ్లు. కాపురం నిలబెట్టుకోమని ఉచిత సలహాలు ఇస్తూండేవాళ్లు. దాంతో విసిగిపోయిన వాసు కొన్నాళ్లు శివానీ ఇంటికి వచ్చి ఉంది ఇద్దరు పిల్లలతో సహా.

అప్పుడు తన వైవాహిక జీవితంలో తను అనుభవించిన కష్టాలు, సురేంద్ర కుటిలత్వం అన్నీ వివరంగా చెప్పుకుంది అక్కా బావలతో.

అనంత్ వాసు చెప్పేది శ్రద్ధగా వినేవాడు. కొన్ని విషయాలు తరచి తరచి మరీ అడిగి వివరంగా తెలుసుకునే వాడు.

వాసుకి బావగారి సహృదయానికి, సానుభూతికి మురిసిపోతూ ఏదీ దాచకుండా అన్నీ వివరంగా చెప్పేది.

"ఏమండీ... వాసు కథని నవలలా మలిచేగా మీరు నవలల పోటీల్లో మొదటి బహుమతి సంపాదించారు. అందులో సగం పోనీ ఓ పదివేలు ఇవ్వడం న్యాయం..." అంది శివానీ.

అనంత్ రచయిత... బంధువులు, మిత్రులు ఇళ్లల్లో కథలు, సంఘటనలు అన్నీ జాగ్రత్తగా గమనిస్తూ ఉంటాడు.

ఎంతో సానుభూతి చూపిస్తూ వివరాలు అన్నీ జాగ్రత్తగా రాబడతాడు. వాటికి ఇంకొంచెం చిలవలు, పలవలు చేర్చి మసాలా కలిపి కథలుగా మలుస్తాడు.

"నాన్సెన్స్.. వాసుకి కథేమిటి... అలాంటి కథ ఒక్క వాసుకే ఉంటుందా? అలాంటి వాళ్లు సురేంద్ర కంటే నికృష్టమైన వాళ్లు ఎంతోమంది ఉన్నారు. ఏదో మీవాళ్ల కథల వల్లే నేను రచయితనైనట్టు మాట్లాడుతున్నావు..." అనంత్ బుద్ధి తెలిసిన శివానీ మొహం చిన్నబోయింది.

"ఏమైనా అనండి.. మీలాంటి వాళ్లంతా ఎదుటి వాళ్ల జీవితాలని ఎక్స్‌ప్లాయిట్ చేసి డబ్బు చేసుకుంటున్నారన్నది నిజం..."

"చాలా బావుంది... నువ్వలా అనుకుంటే ఎవరికీ అభ్యంతరం లేదులే... కొన్ని సంఘటనల ఆధారంగానే కథలు, సినిమాలు పుట్తాయి. అంటే ఆ ప్రొడ్యూసర్లంతా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నట్టేగా. ఏ కథకైనా కొంతవరకు నిజ సంఘటనలు ఆధారం అవుతాయి. ఒక్కోసారి కల్పన నిజం అవుతుంది" అనంత్ తనని తాను సమర్ధించుకుంటూ అన్నాడు.

"అవును వాళ్లు కూడా ఓ రకంగా ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నట్టే.. జరిగిందానికి మసిపూసి మారేడు కాయ చేసి జరగనివి కొన్ని చేర్చి జరిగింది కొంత దాచి సినిమాలు, నాటకాలు తయారుచేసి డబ్బు చేసుకుంటున్నారు. దాన్నెవరూ ఎక్స్‌ప్లాయిటేషన్ అనటం లేదు. ప్రజల్లో అవేర్‌నెస్ రావడం కోసం... చైతన్యం కలిగించడం కోసం అంటున్నారు"

"శివానీ.. ఎవరి గురించో ఆలోచించకు. వాస్తవంలో బతుకు. మన కోరికలు కలల గురించి ఆలోచించు. మా చెల్లెలు శిల్ప చంద్రహారం చూసి ముచ్చటపడ్డావు కదా. కొనుక్కో..."



"నాకు చంద్రహారం వద్దు... ప్లీజ్ ఏమైనా సహాయం అందితే వాసు దాని పిల్లల్ని పెట్టుకుని గౌరవంగా బతకగలుగుతుంది.

ఎంతోమంది దురదృష్టవంతులున్నారు ఈ లోకంలో రైటే. వాళ్లందరి గురించీ ఆలోచించటం లేదు. వాసుకి నా చెల్లెలు దాని కథ పత్రికలకెక్కించి డబ్బు సంపాదించినప్పుడు దానికి సాయం చేయడం మన ధర్మం..."

అనంత్ కళ్లు కోపంతో ఎర్రబడ్డాయి.


"ఇంకోసారి మీ చెల్లెలు కథ పత్రికలకెక్కించాను అంటే ఊరుకోను. ఏదో మీ చెల్లెలొక్క దానికే అన్ని కష్టాలు ఉన్నట్టు. అలాంటి వాళ్లు ఈ లోకంలో చాలామంది ఉన్నారు"

శివానీ మరేం మాట్లాడలేదు కానీ ఆలోచనలో పడింది.

రచయితలంతా వాళ్ల కథలో అంత ఉదాసీనతతోనూ, సహృదయంతోనూ ఉంటారనుకుంటారేమో చాలామంది. కానీ వాళ్లు మామూలు మనుషులే. వాళ్ల అచ్చం సగటు మనిషిలాగే ప్రవర్తిస్తారు. అంత సంకుచితంగానూ ఉంటారు. ఉదాత్తత, త్యాగబుద్ధి అన్నీ కథల వరకే. ఇదివరకో సారి అనంత్‌ని తను సరదాగా వెక్కిరించింది కూడాను.

"బావుంది శివానీ నువ్వన్నది.. రైటర్లూ మామూలు మనుషులే.. వాళ్లు అందరిలాగా ప్రవర్తిస్తారు. రాసే వాళ్లంతా వాళ్లు రాసేది ఆచరిస్తూ, త్యాగాలు చేసేస్తూ ఉండాలంటే రచయితలనే వాళ్లే ఉండరు. అయినా నువ్వో సంగతి మర్చిపోతున్నావు. రచయితలు మంచివాళ్ల గురించి రాసినట్టే కుళ్లు మనుషుల కుతంత్రాలు గురించి కూడా రాస్తుంటారు"

అనంత్ అన్నదీ నిజమే అన్పిస్తుందొక్కోసారి. వందల్లో అయితే అనంత్‌ని అడిగో, అడక్కుండానో సాయం చెయ్యగలదు తను.. హైదరాబాద్ వచ్చినప్పుడు వాసుకి బట్టలు, తన చీరలు, కొంత



## ది గ్రేట్ భూమి

సూర్యుడి ఉపరితలంలో భరించలేని ఉష్ణోగ్రత ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. ఇన్నాళ్లూ...భూమి మధ్య భాగంలో ఉండే ఉష్ణోగ్రత కంటే సూర్యుడి ఉపరితలం మీద ఉండే ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందని అందరూ అనుకుంటూ వచ్చారు. అయితే అది నిజం కాదనీ ఇన్నాళ్లూ అనుకుంటున్నట్లు ఖగోళం మధ్య భాగంలో 2700 నుండి 3700 సెంటీగ్రేడ్ డిగ్రీలు కాకుండా 6880 సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత ఉంటుందని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు తేల్చి చెప్పారు. మరి ఎప్పుడూ భూమి లోపలకు పోవడానికి పొరపాటనైనా కూడా ప్రయత్నించకండేం!

## పక్షపాతం

పశ్చిమ దేశాలలో అధ్యాపక వృత్తిలో ముఖ్యంగా ప్రాథమిక, సెకండరీ విద్యా సంస్థలలో పనిచేసే వారిలో స్త్రీలు సగం కంటే ఎక్కువగా ఉన్నారట. అంతవరకూ బాగానే ఉంది. అంత ఎక్కువ సంఖ్యలో స్త్రీలు ఈ వృత్తిలో ఉన్నా విద్యా సంస్థల అధిపతులు అంటే ప్రిన్సిపాల్ వంటి పదవుల విషయానికి వస్తే పురుషులే ఎక్కువగా ఉన్నారు. బ్రిటన్, అమెరికా, కెనడాలలో సెకండరీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లలో స్త్రీలు 16, 10, 5 శాతం మాత్రమే ఆక్రమిస్తున్నారనటం దీనికి రుజువు. అదే కెనడాలో అయితే మహిళా ప్రిన్సిపాళ్ల సంఖ్యను వేళ్లమీద లెక్కించవచ్చును. ఏమయినా మన సమాజం ఇంకా స్త్రీలకు సరైన హక్కుల్ని కలుగజేయ లేదే మోననిపిస్తుంది.

-మౌన

సామాను, పిల్లలకి నాలుగు జతల బట్టలు కొత్తవి కొని అన్నీ ఇచ్చింది.

కానీ అదేం మూలకి వాసుకి పదో తరగతి ఫెయిలయింది.

ఏ ఉద్యోగమూ రాదు. కుట్లు, అల్లికలు బాగా వచ్చు కాబట్టి కుట్టుసెంటర్ లాంటిది పెట్టుకోవాలనుకుంటోంది.

వాసు అన్నయ్య పరిస్థితి అంతంతమాత్రం. పల్లెటూళ్లో ఏదో సంసారం ఈడ్చుకొస్తున్నాడు. వాసుకి ఇద్దరు పిల్లలతో ఇంట్లో ఉంచుకుంటున్నాడు.

అదే పెద్ద భాగ్యం. అనంత్ సాయం చేస్తే అది ఎంతో మేలు చేసినట్టవుతుంది. కానీ అనంత్ చెయ్యడు.

వాసు ఎవరింటికో వెళ్లి వాళ్ల మిషన్ మీద బట్టలు కుట్టి సంపాదిస్తోంది.

ఓ షాపులాంటిది ఉంటే వాసుకి స్వతంత్రంగా బతకగలుగుతుంది కానీ...

"అమ్మా..." పెద్దగా అరుస్తూ, ఏడ్చుకుంటూ వస్తున్న మల్లమ్మని దొడ్లోకి లాక్కుపోయింది శివానీ.


"ఏమిటే ఏమైంది... ఎందుకలా అరుస్తున్నావు..." అడిగింది.

'మల్లమ్మ మొగుడు కామెర్ల వ్యాధితో మంచం మీదున్నాడు. ప్రాణం మీదకి రాలేదు కదా'

"రంగయ్యకి ఒంట్లో బావుంది కదా" శివాని ఆందోళనగా అడిగింది.

"దెబ్బ మీద దెబ్బ అమ్మా... ఆడికి కాస్త ఉందంటే...మా పెద్దోడు నిచ్చెన మీంచి జారి పడ్డాడమ్మా పన్లోకి వెళ్లి. ఇప్పుడు వాడిని ఆస్పత్రిలో జాయిన్ చేసి వస్తున్నా. మీరే ఆదుకోవాలమ్మా.. సానా డబ్బయితేది కాలు ఇరిగింది... కొంచెం డబ్బు సర్దమ్మా..." మల్లమ్మ కళ్లు ఒత్తుకుంటూ అంది.

రంగయ్య మంచం మీద ఉండడంతో మల్లమ్మ పెద్ద కొడుకు పన్నెండేళ్ల వాడు. స్కూలు మానేసి కూలీకి వెళ్తున్నాడు.




తా పే వే ఒ స్త్రీ దగ్గర పనిచేస్తూ నిచ్చెన మీంచి జారి పడ్డాడ ం. మల్లమ్మ ముందరే రెండు వందలు ఎడ్వాన్స్ తీసుకుంది.

ఇప్పుడెంత ఇవ్వాలి అని ఆలోచిస్తూ లోపలికెళ్లింది శివాని.

"శివానీ.. మల్లమ్మ ఎందుకేడుస్తోంది.. దాని మొగుడు..."

"బాగానే ఉన్నాడంట... కొడుక్కి కాలు విరిగిందింట... డబ్బు సర్దమంటోంది" అనంత్‌ని అడ్డుకుంటూ జవాబిచ్చింది శివానీ.

ఆ రోజు ఆదివారం కాబట్టి అనంత్ ఇంట్లోనే ఉన్నాడు.

"కాలు విరిగిందా...ఎలా... ఆటల్లోనా?" అనంత్ మంచం మీంచి లేస్తూ అడిగాడు. శివాని అనంత్‌వైపు చిరాగ్గా చూసింది. "అదసలే దుఃఖంలో ఉంది. ఇప్పుడు మీరు దాన్ని కదిలించకండి. ఆటల్లోనే అయుంటుంది"

శివాని మల్లమ్మ కొడుకు ఇల్లు గడవక కూలికి వెళ్తున్నాడు అని చెప్పకుండా ఊరుకుంది.

అది తెలిస్తే అనంత్ అర్జెంట్‌గా చైల్డ్ లేబర్ మీద ఓ కథ హృదయం కదిలించేలా రాసి పారేస్తాడు. అనంత్‌కి... ఆ మాటకొస్తే రచయితలకి ఇలాంటి విషయాలు తెలియవని కాదు కానీ, అనంత్ ద్వారా మల్లమ్మ కథ పత్రికకెక్కడం శివానీకి ఇష్టం లేదు. వెయ్యి రూపాయలు చేతిలో పెడ్తున్న శివాని వంక ఆశ్చర్యంగా, కృతజ్ఞతగా చూసింది మల్లమ్మ.

శివానీ నెలకి నాలుగు వందలు ఇస్తుంది మల్లమ్మకి ఇంచుమించు మూడునెలల జీతం.

"ఎలాగో వీలు చూసుకుని మీ ఇంటి పని చేసి పోతానమ్మా..." మల్లమ్మ కళ్లనీళ్లతో అంది.

"శివానీ సాయంత్రం సినిమాకెళ్దాం..." అనంత్ అన్నాడు మూడింటికి టిఫిన్ తింటూ.

అనంత్‌కి ఆఫీస్ పని, రచనా వ్యాసంగంతో బయటికి వెళ్లడానికి ఎక్కువ సమయం దొరకదు. అందుకే శివానీ అల్లరిగా అడిగింది.

"ఏంటో విశేషం ఇవ్వాళ..."

"సినిమాకెళ్లడానికి విశేషమేమిటోయ్ జస్ట్ లైక్ దట్..."

జాహ్నవి, రాకేష్ చదువుకుంటూ ఇంట్లోనే ఉండి పోతామన్నారు.

అందుకని శివాని, అనంత్ ఇద్దరే బయలుదేరారు సినిమాకి.

"ఇటు ఎక్కడికి?"

కారు సినిమా థియేటర్ వైపు కాకుండా పక్క దారి మళ్లడంతో శివానీ అడిగింది.

"ఇంకా చాలా టైముంది సినిమా స్టార్ట్ అవ్వడానికి. మెల్లిగా వెళ్దాం. ఈ దార్లోంచి వెళ్దాం" అనంత్ కారు చిన్న సందుగుండా పోనిస్తూ అన్నాడు.

"చక్కని రాజమార్గాలుండగా సందులదూరనేల..." శివానీ వచ్చీరాని రాగంతో పాడింది.

"సందులు, గొందులు కూడా అప్పుడప్పుడు సందర్శిస్తూ ఉండాలోయ్. అప్పుడే మనుషులు మనుగడ గురించి అవగాహన వస్తుంది"

"మీకు కథలకి థీమ్స్ దొరుకుతాయి. ప్రేరణ దొరుకుతుంది అని'' శివానీ నవ్వుతూ అంది.

"ప్రేరణా! మా ఆఫీసు ప్రేరణ దొరికితే ఓకే'' అనంత్ కూడా శివానీని ఉడికిస్తూ అన్నాడు.

ప్రేరణ అనే అమ్మాయి అనంత్ ఆఫీసులో పని చేస్తుంది. చాలా అందమైన అమ్మాయి. అనంత్ కథలు, నవలలు అంటే పడి చచ్చిపోతుంది. ఇంటికి కూడా వస్తూ ఉంటుంది. అప్పుడప్పుడు అనంత్‌ని పొగిడి ఆకాశానికెత్తయ్యడానికి.. "అక్కయ్యా'' అంటూ శివానీతో కూడా చాలా చనువుగా ఉంటుంది.

"అబ్బ ఈ కంపులోంచేమిటండీ...'' శివాని ముక్కుకి కర్చీఫ్ అడ్డుపెట్టుకుంటూ విసుగ్గా అంది. కొంచెం దూరంలో ఏదో గోలగోలగా ఉంది. చాలా మంది ఒకళ్లమీద ఒకళ్లు అరుచుకుంటున్నారు. ఎవరో సర్దిచెప్తున్నారు. కొంతమంది ఆడాళ్లు, మగాళ్లు దూరంగా నిలబడి చోద్యం చూస్తున్నారు.

'హతోస్మి. అనంత్‌కి కావాల్సింది దొరికింది. ఇంక సినిమా చూసినట్టే' శివానీ అనుకుంది మనసులోనే.

అనంత్ కారు మెల్లిగా ఓ పక్కన ఆపాడు. ఆ మురికివాడలో ఇళ్లు చిన్న చిన్న రేకుల షెడ్లు. ఒక దాని పక్కన ఒకటి ఉన్నాయి. మురుగు కాలువల కంపు,

ఇళ్లల్లోంచి వస్తున్న ఉల్లిపాయ, కోడిగుడ్లవాసన, మరుగుదొడ్ల వాసన అన్నీ కలగలిపిన వాసన ఉక్కిరిబిక్కిరి చేస్తూ వాంతి వచ్చినంత పనైంది శివానీకి.

కారు అద్దాలు మూసి మూతికి కర్చీఫ్ అడ్డుపెట్టుకుని అసహనంగా చూస్తుంది అనంత్ రాక కోసం.

"సారీ... శివానీ ఇంక ఇవ్వాళ సినిమాకి వెళ్లలేం.. సినిమా మొదలయి ఉంటుంది. అసలే కొత్త సినిమా టికెట్లు కూడా దొరకవు. ఇంటికెళ్లిపోదాం'' అనంత్ కారు వెనక్కి మళ్లిస్తూ అన్నాడు.

శివానీ వంట, భోజనాల పనిలో పడితే అనంత్ సీరియస్‌గా రాసుకుంటూ కూర్చున్నాడు.

"ఓహ్ చాలా మంచి ప్లాట్ శివానీ. ఆవిడ అతనికి రెండో పెళ్లాం. రెండో పెళ్లాం అతన్ని విడిచిపెట్టాయ్యాలనుకుంటోంది. మొదటి పెళ్లాం తన కొడుకుని తనకిమ్మని పంచాయతీ పెట్టింది. ఆ పిల్లాడు అమ్మ, అయ్య ఇద్దరూ వద్దు రెండో ఆవిడ అదే మారుటితల్లితో పోతానంటున్నాడు. భలే కథ...'' శివానీకి అనంత్ కథ చెప్తుండగానే నిద్రపట్టింది.

***

అనంత్ చెల్లెలు ఫ్యామిలీ, ఇంకో నాలుగు కుటుంబాల వాళ్లు, అనంత్ స్నేహితులు డిన్నర్‌కి వచ్చారు ఆ రోజు.

శివానీ పుట్టినరోజు అని అనంత్ అందర్నీ ఆహ్వానించాడు.

శివానీ రెండు, మూడు ఐటమ్స్ హోటల్ నుంచి తెప్పించింది.

మిగతా వంట వంటమనిషిని పెట్టి చేయించింది. పిల్లలు, పెద్దలతో ఇల్లంతా హడావిడిగా నవ్వులపువ్వులతో సందడిగా ఉంది. శివానీ నెమలి కంఠం రంగు పట్టుచీర కట్టుకుంది. తలంటు పోసుకున్న జుట్టు చక్కగా అలంకరించుకుంది. అతిథులంతా శివానీ అందాన్ని, అనంత్ చీర సెలక్షన్‌ని పొగుడుతున్నారు.

శివానీ కేక్ కట్ చేసింది. అందరూ 'హేపీ బర్త్ డేకి...' అనంత్ శివానీ మెడలో రెండు పేటల చంద్రహారం వేశాడు.

"శివానీ గారు ఏ జన్మలోనో పుణ్యం చేసుకు పుట్టారు. మా ఆయనకి నా పుట్టిన రోజే గుర్తుండదు. ఎక్కడ చీర కొనాల్సి వస్తుందో అని..''

రాధిక, రాజీవ్ వంక టీజింగ్‌గా చూస్తూ అంది. రాజీవ్ అనంత్ కొలీగ్.

"అనంత్ మీ ఆవిడ పుట్టినరోజుకింక మమ్మల్ని పిలవకు. ఇంటికెళ్లాక మా వాళ్ల సణుగుడు, గొణుగుడు మొదలైపోతుంది. నువ్వంటే డబల్ ఇన్‌కమ్ వాడివి. ఎన్నయినా కొంటావు'' సతీష్ మూతి బిగించి అంటూంటే అందరూ సరదాగా నవ్వుతున్నారు.

అనంత్ చంద్రహారం కొన్నాడని తెలియదు శివానీకి.

ఆ సర్ప్రైజ్ గిఫ్ట్‌కి పొంగిపోవడానికి బదులుగా శివానీ మనస్సు కుంగిపోయింది.

వాసు కష్టాలు, కన్నీళ్లు చంద్రహారం రూపంలో తన మెడకి చుట్టుకున్నట్టు ఉక్కిరిబిక్కిరైపోయింది

శివానీ. కళ్లల్లోంచి రెండు కన్నీటి చుక్కలు బుగ్గల మీదనే జారాయి.

దాని అర్థమేమిటో ఎవరికీ అంతుపట్టలేదు. ఆనంద భాష్పాలు కాబోలు అనుకున్నారు. ఆ కన్నీళ్లకి అర్థం తెలిసిన అనంత్‌వర్మ శివానీ మనస్సులో అలజడి తెలిసినా తెలియనట్టు మా ఫ్రెండ్స్‌తో తన కొత్త కథల గురించి డిస్కస్ చేస్తున్నాడు ఆనందంగా. ★



## అంతా మంచికే

ఒకోసారి కోరుకున్నవి మననుంచి వదిలి వెళ్ళిపోతుంటాయి. సినిమా తారలు తమ అందాన్ని పదికాలాలపాటు పదిలంగా ఉంచుకోవడానికి కఠినమైన వ్యాయామాలు చేస్తుంటారు. డైటింగ్‌లతో తమకెంతో ఇష్టమైన ఆహారాన్ని త్యజిస్తారు. అయితే కొన్నిసార్లు ఇదంతా రివర్స్‌లో జరుగుతుంది. సినిమాలో పాత్రలకి తగ్గట్టు బొద్దుగా మారడానికి ఆహారాన్ని ఎక్కువగా తీసుకుంటారు. ఇప్పుడు కరీనాకపూర్ పరిస్థితి ఇలాగే ఉంది. 'చమేలీ' చిత్రం కోసం ఈమె బాగా తింటోంది. అందుకేనేమో బాగా బొద్దుగా తయారైంది. ఈ సంగతే ఆమెనడిగితే 'అవును. నేను మునుపటికంటే బాగా బరువు పెరిగాను. ఈ సినిమాలో వేశ్యపాత్ర కోసం ఇలా తయారుకావాల్సి ఉంది' అంటూ చెప్పుకొచ్చింది కరీనా. దీంతో తనకిష్టమైన స్వీట్స్‌ని ఆమె తెగ లాగించేస్తోంది. అంతా తన మంచికేనేమో అంటోంది.

